క్లుప్తంగా

జాతీయ భాషకు అధిక ప్రాధాన్యం

సరుబుజ్జిలి: జాతీయ భాష హిందీకి తరగతి గదిలో అధిక ప్రాధాన్యత కల్పించాలని ఎంఈవో-2 కె.శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన హిందీ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఆయన సందర్శించారు. ద్వితీయ భాష హిందీని ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులు అభ్యసించే దిశగా అధ్యాపకులు కృషి చేయాలన్నారు. సమావేశంలో స్థానిక హైస్కూల్ హెచ్ఎం బి.వెంకటరమణ, స్కూల్‌కాంప్లెక్స్ కన్వీనర్ జగన్నాథం, సరుబుజ్జిలి, ఎల్ఎన్‌పేట మండలాల అధ్యాపకులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

హిరమండలం: విద్యారంగ సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ పాత్ర మరువరానిదని సంఘ నాయకులు తెలిపారు. యూటీఎఫ్- 2024 క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ అలుపెరగని కృషి చేసిన విషయాన్ని గుర్తుచేశారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

బాలల హక్కులపై శిక్షణ

పొందూరు: బాలబాలికలు చదువుకునే హక్కును కాలరాసే వారిపై తగుచర్యలను ప్రభుత్వం తీసుకుంటుందని ఇండియా లిటరసీ ప్రాజెక్టు లెర్నింగ్ కోఆర్డినేటర్ టంకాల కరుణాకరరావు అన్నారు. స్థానిక దివ్యజ్ఞాన సమాజంలో బాలల హక్కులపై పొందూరు, జి.సిగడాం మండలాల్లోని ఎంపిక చేసిన 12 ఉన్నత పాఠశాలలు, మూడు జూనియర్ కళాశాలల నుంచి ఎంపిక చేసిన బాలల హక్కుల సంఘాల సభ్యులకు ఒక్క రోజు శిక్షణను శుక్రవారం నిర్వహించారు. ప్రాజెక్టు సభ్యులు జీవీ రమణ, మాధవి, శ్రావణి, కల్పన, మెహర్వాణీ, హేమసుందర్, అప్పలనాయుడు, మేరీరాణి ఉన్నారు.

ప్రణాళికా బద్ధంగా బోధన చేయాలి



హెచ్ఎం సింహాచలానికి నెలవారి చార్ట్‌ను తెలియజేస్తున్న ఉపాధ్యాయులు

పాతపట్నం: విద్యార్థులకు ప్రణాళికా బద్ధంగా బోధన చేయాలని కొరసవాడ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.సింహాచలం అన్నారు. కొరసవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సబ్జెక్టు వారీగా అధ్యాపకులతో నెల వారీ అంశాలను తెలియజేయాలన్నారు. ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలను పెంచేందుకు సమావేశాలు ఉపయోగపడతాయన్నారు. కొరసవాడ, కాగువాడ, బూరగాం పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవగాహనతోనే కుష్టువ్యాధి నిర్మూలన



ఎల్‌సీడీసీ అక్షర ఆకృతిలో విద్యార్థులు

నరసన్నపేట: అవగాహనతోనే కుష్టు వ్యాధిని నిర్మూలించగలమని డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వాన సురేష్ అన్నారు. లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపైన్(ఎల్‌సీడీసీ) సర్వే కార్యక్రమంలో భాగంగా మాకివలస పీహెచ్‌సీ పరిధిలోని సత్యవరం గ్రామంలో సర్వే తీరును శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఇంటికి వైద్య సిబ్బంది వెళ్లి సభ్యులను పరీక్షించి సర్వేలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు బాధ్యతగా సర్వే నిర్వహించాలని కోరారు. అనంతరం సత్యవరం ఉన్నత పాఠశాల్లో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎల్‌సీడీసీ అక్షర మాల ఆకృతి ఆకట్టుకుంది.

వైఎస్సార్‌సీపీ మహిళాధ్యక్షురాలుగా డిల్లెమ్మ



డిల్లెమ్మకు పార్టీ కండువా వేస్తున్న కృష్ణదాస్

సారవకోట: వైఎస్సార్‌సీపీ సారవకోట మండల కమిటీ మహిళా అధ్యక్షురాలుగా పెద్దలంబ గ్రామానికి చెందిన కొండాల డిల్లెమ్మను అధిష్టానవర్గం నియమించారు. ఆమెను నరసన్నపేట శాసనసభ్యుడు ధర్మాన కృష్ణదాస్ పార్టీ కండువా వేసి అభినందించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈమె పెద్దలంబ సర్పంచ్‌గా గతంలో పని చేశారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

బూర్జ: మహిళలు ఆర్థికంగా ఎదుగుతూ వ్యాపారవేత్తలు కావాలంటే నాబార్డు ద్వారా అందజేస్తున్న పథకాలు సద్వినియోగ పర్చుకోవాలని జిల్లా నాబార్డు జనరల్ మేనేజర్ కె.వరప్రసాద్ అన్నారు. పెద్దపేట సచివాలయం పరిధిలోని కొండపేట గ్రామంలో స్వయం సహాయక సంఘాల మహిళలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు.

● అదే జోరు..



ఆమదాలవలస రూరల్: శ్రీనివాచార్యులపేట గ్రామంలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్



ఎల్.ఎన్.పేట: కరకవలస జెడ్పీ పాఠశాలలో వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్న పీఈటీ యశోద, హెచ్ఎం రామారావు



కొత్తూరు: కురిగాం జెడ్పీ ఉన్నత పాఠశాలలో బ్యాడ్మింటన్ ఆడుతున్న క్రీడాకారులు



కొత్తూరు: కురిగాం జెడ్పీ ఉన్నత పాఠశాలలో క్రీడలను ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ రాజులు నాయుడు, పీడీ చిన్నయ్య



నరసన్నపేట: చిక్కాలవలసపై గెలిచిన బసివలస క్రికెట్ టీమ్



నరసన్నపేట జూనియర్ కళాశాలలో పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ ఆరంగి మురళి



జలుమూరు: సుందరాపురంలో క్రికెట్ కిట్లను పంపిణీ చేస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు మొజ్జాడ శ్యామలరావు



బూర్జ: ఓవీపేట జెడ్పీ హైస్కూల్లో క్రికెట్ ఆటను ప్రారంభిస్తున్న నాయకులు

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా నిర్వహిస్తున్న 'ఆడుదాం–ఆంధ్రా' క్రీడా పోటీలు జోరుగా సాగుతున్నాయి. వయస్సుతో సంబంధం లేకుండా అందరూ తమ ప్రతిభకు పదునుపెడుతున్నారు. శుక్రవారం నిర్వహించిన ఖోఖో, కబడ్డీ, క్రికెట్, బ్యాడ్మింటన్ తదితర పోటీలు ఉత్సాహంగా జరిగాయి. నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వలంటీర్లు భాగస్వాములయ్యారు.

ప్రతీ ఇంటికీ సంక్షేమం చేరువ

- ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్
- పెద్దలంబలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



పెద్దలంబలో సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

సారవకోట: ప్రతీ ఇంటికి సంక్షేమాన్ని చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. పెద్దలంబ పంచాయతీలో సర్పంచ్ ఇప్పిలి షణ్ముఖరావు ఆధ్వర్యంలో పెద్దలంబ, నారాయణపురం, మూగుపురం, కురమన్నపేట గ్రామాల్లో 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. నిరంతరం ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ధర్మాన పద్మప్రియ, బాడాన కృష్ణారావు, జన్ని అనిరుద్రుడు, సాదు సతీష్, శంకరబాబు, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, వైస్ ఎంపీపీలు గుణుపురం రామారావు, ఎడ్ల అసిరయ్య, సారవకోట పీఏసీఎస్ చైర్మన్ గెల్లంకి వెంకటరావు, లైవ్ స్టాక్ అసోసియేషన్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నక్క తులసీదాస్, నాయకులు వరుదు దేవీప్రసాద్, రావాడ శ్రీనివాసరావు, ఇప్పిలి వెంకటరావు, పల్లి కృష్ణారావు, తాడేల రామదాస్, రంజిత్, వెలమల సింహాచలం, కొండాల రాజు ఉన్నారు.

రైతులకు నష్టం జరిగితే చర్యలు

- స్పీకర్ తమ్మినేని సీతారాం
- అధికారులతో సమీక్ష



అధికారులతో సమీక్షిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలసరూరల్/సరుబుజ్జిలి: రైతులకు నష్టం కలుగజేస్తే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పీకర్ తమ్మినేని సీతారాం హెచ్చరించారు. ఆమదాలవలస మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలుకు సంబంధించి సివిల్ సప్లయ్ డీటీలతో సమీక్షా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతుల సంక్షేమ కోసం తీసుకుంటున్న ప్రతీ నిర్ణయాన్ని వారి దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈక్రాప్ నమోదు చేసుకున్న రైతుల నుంచి ఇప్పటి వరకు ఎన్ని మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించారో అడిగి తెలుసుకున్నారు. ప్రతీ గింజను ఎటువంటి కొర్రీలు వేయకుండా కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొన్ని చోట్ల మిల్లర్లు క్వింటాకు ఐదు నుంచి పది కిలోలు అదనంగా తూకంలో చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని.. ఇది మంచిపద్ధతి కాదన్నారు. సివిల్ సప్లయ్ అధికారులు సక్రమంగా పని చేయకపోతే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు.

తుఫాన్ సమయంలో తడిసిన ధాన్యం కొనుగోలుకు చొరవచూపాలన్నా రు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి రైసుమిల్లులు తనిఖీ చేయాలన్నారు. సమావేశంలో సరుబుజ్జిలి జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బెవర మల్లేశ్వరరా వు, వైస్ ఎంపీపీ శివానందమూర్తి పీఏసీఎస్ అధ్యక్షుడు జి.శ్రీనివాసరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

చదువులకు ప్రాధాన్యం



రెడ్డి శాంతి

ఎల్.ఎన్.పేట: రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తరువాత పేద, మధ్య తరగతి, సామాన్య కుటుంబాల విద్యార్థుల ను ఆదుకునేందుకు, వారికి ఉన్నత చదువులు అందించేందుకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రటకన విడుదల చేశారు. విద్యా రంగంలో సమూల మార్పులు తెచ్చిన ఘనత సీఎం జగన్ కు దక్కిందన్నారు. పాఠశాలల అభివృద్ధికి నాడు-నేడు పథకం అమలు, ప్రతీ విద్యార్థిని చదివించాల నే ఆశయంతో తల్లుల ఖాతాలకు నేరుగా అమ్మఒడి నిధులు జమ చేస్తున్నారని గుర్తు చేశారు. జగనన్న విద్యా కానుక కిట్లు, విదేశీ విద్యతో పాటు కాలేజీలో చదువుకునేందుకు ఫీజులు, మెస్ చార్జీలు కట్టుకునేందుకు ఇబ్బందులు పడకూడదనే ఆలోచనతో విద్యా దీవెన, వసతి దీవెన ద్వారా ప్రతీ ఏడాది విద్యార్థులకు ఖర్చయ్యే నిధులు ప్రభుత్వమే చెల్లి స్తుందన్నారు. ఇందులో భాగంగానే పాతపట్నం నియోజకవర్గంలో జగనన్న విద్యా దీవెన (జేవీడీ) పథకంలో 5,220 మంది విద్యార్థుల బ్యాంకు ఖాతా లకు రూ.3,45,47,991 నిధులను ముఖ్యమంత్రి శుక్రవారం విడుదల చేశారన్నారు. చంద్రబాబు పాలనలో ప్రభుత్వ విద్య నిర్వీర్యం అయిందన్నా రు. నిరంతరం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

హిరమండలం: మండలంలో వైఎస్సార్‌సీపీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడిగా నియమితులైన చెక్క బాలకృష్ణకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి సూచించారు. ఎమ్మెల్యేను బాలకృష్ణ మర్యాద పూర్వకంగా కలుసుకొని కృతజ్ఞతలు తెలియజేశారు. మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మీసాల వెంకటరామకృష్ణ, పార్టీ నాయకులు లుకలాపు ప్రసాద్, చెంచుల రామకృష్ణ, సచివాలయాల కన్వీనర్ పుల్ల వెంకటరమణ, మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ వెలమల బాలరాజు, మైనార్టీ విభాగం అధ్యక్షుడు కేలం నరసింహమూర్తి ఉన్నారు.

పెరటి కోళ్లతో అదనపు ఆదాయం



పెరటి కోళ్లను అందజేస్తున్న పద్మప్రియ

సారవకోట: స్వయంశక్తి సంఘాల సభ్యులకు పెరటి కోళ్ల పెంపకంతో అదనపు ఆదాయం లభిస్తుందని వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ అన్నారు. మండల మహిళ సమాఖ్య కార్యాలయం ఆవరణలో మండలానికి మంజూరైన 45 యూనిట్ల పెరటి కోళ్లను లబ్ధిదారులకు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కోళ్ల పెంపకంతో అదనపు ఆదాయం పొంది మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నారు. ఒక్కొక్క యూనిట్‌లో రూ 3,970 చెల్లిస్తే 11 కోళ్లతో పాటు దాణా, మెడికల్ కిట్ అందిస్తున్నట్లు ఏపీఎం గోవిందరాజులు తెలిపారు. ఎంపీడీవో రాంబాబు, లైవ్ స్టాక్ వైద్యులు సన్యాసిరావు, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, లైవ్‌స్టాక్ అసోసియేషన్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నక్క తులసీదాస్, పార్టీ నాయకులు రావాడ శ్రీనివాసరావు, వరుదు దేవీ ప్రసాద్ ఉన్నారు.

కలలను సాకారం చేసుకోవాలి



మాట్లాడుతున్న మోహనరావు

నరసన్నపేట: ప్రతీ మహిళ కుటుంబం లక్షాధికారి కావాలనే కలలను సాకారం చేసుకోవడం కోసం గ్రామాల్లో ఆర్థిక వనరుల సమీకరణ పెంచుకోవాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ (ఐబీ) మోహనరావు అన్నారు. స్థానిక ఐకేపీ భవనంలో నాలుగు రోజులుగా గ్రామ సంఘాల వీవోలకు విజన్ బిల్డింగ్‌పై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో సామాజిక అభివృద్ధి, స్వయం సమృద్ధి పెంపొందించుకోవాలని సూచించారు. ఇదే గ్రామాల్లో ఆర్థిక పురోగతి సాధించడానికి వీలు అవుతుందని.. దీంట్లో భాగంగా లక్ష్యాలు నిర్దేశించుకోవాలన్నారు. ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, జీవనోపాధి మెరుగుకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. స్వయంశక్తి సంఘాల్లో ఉన్న మహిళలకు స్వయం సమృద్ధిపై అవగాహన కలిగించాలన్నారు. శిక్షణలో జిల్లాలో ఎంపిక చేసిన పది మండలాలకు చెందిన ఏపీఎంలు, కంప్యూటర్ ఆపరేట ర్లు, వీవోలు పాల్గొన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ డీపీఎంలు నారాయణరావు, వైకుంఠరావు, ఏరియా కోఆర్డినేటర్ కొండలరావు, లీగల్ ఏపీఎం బసవరాజు, నరసన్నపేట ఏపీఎం హేమసుందరరావు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి ఉన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



నరసన్నపేట: ట్యాబ్‌లతో విద్యార్థులు, నాయకులు



పొందూరు: ట్యాబ్‌లను అందుకుంటున్న విద్యార్థులు

నరసన్నపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేశారని నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి అన్నారు. కార్పొరేట్ స్థాయిలో డిజిటల్ విద్య అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. సత్యవరం స్కూల్లో ఎనిమిదో తరగతి విద్యార్థులు 28 మందికి ట్యాబ్‌లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగేళ్ల క్రితానికి, ప్రస్తుతానికి పాఠశాలల రూపురేఖలు మారాయన్నారు. విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ట్యాబ్‌లను సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. ప్రధాన ఉపాధ్యాయురాలు వకులా దేవి, ఉపాధ్యాయులు, వార్డు సభ్యురాలు ఇప్పిలి నీలం పాల్గొన్నారు.

పొందూరు: తాడివలసలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ట్యాబ్‌లను తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ తమ్మినైన ప్రసాదరావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు పైడి పోలయ్య పంపిణీ చేశారు. వీటిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇన్‌చార్జి హెచ్ఎం జి.సాయికుమార్, ఉపాధ్యాయులు గురుగుబెల్లి గోపాలరావు, చౌదరి వేణుగోపాల్, దవళ పెంటయ్య ఉన్నారు.

వైఎస్సార్‌సీపీలో 15 కుటుంబాలు చేరిక



పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

సారవకోట: మండలంలోని పెద్దలంబ గ్రామానికి చెందిన 15 కుటుంబాలు నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. టీడీపీ సానుభూతిపరులైన వీరికి స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు కొండాల రాజు ఆధ్వర్యంలో పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఇప్పిలి షణ్ముఖరావు, బాడాన కృష్ణారావు, జన్ని అనిరుద్రుడు, సాదు సతీష్, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, వైస్ ఎంపీపీలు గుణుపురం రామారావు, ఎడ్ల అసిరయ్య, సారవకోట పీఏసీఎస్ చైర్మన్ గెల్లంకి వెంకటరావు, లైవ్ స్టాక్ అసోసియేషన్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నక్క తులసీదాస్, పార్టీ నాయకులు వరుదు దేవీప్రసాద్, రావాడ శ్రీనివాసరావు, ఇప్పిలి వెంకటరావు, పల్లి కృష్ణారావు, తాడేల రామదాస్, వెలమల సింహాచలం ఉన్నారు.

భవనాలను అందుబాటులోకి తీసుకురండి

- మండల సమావేశంలో ధర్మాన కృష్ణచైతన్య



మాట్లాడుతున్న కృష్ణచైతన్య

పోలాకి: మండలంలోని 23 సచివాలయాల పరిధిలోని సచివాలయాలు, ఆర్‌బీకేలు, వెల్‌నెస్ సెంటర్లతో పాటు ఇతర పరిపాలన భవనాలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని జెడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య అధికారులు, నాయకులకు సూచించారు. మండల సమావేశం ఎంపీపీ ముద్దాడ దమయంతి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కృష్ణచైతన్య మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకుకొచ్చిన మార్పును సచివాలయాల స్థాయిలోనే ప్రజలు గుర్తించేలా.. అక్కడే పరిపాలన జరిగేలా శతశాతం భవనాలను అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. దీనిపై పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు మాట్లాడుతూ.. పంచాయితీరాజ్ జేఈ కీర్తన, డీఈ సత్యంనాయుడులు కొర్రీలు పెడుతున్నారని ఆరోపించారు. గుత్తేదారుల నుంచి ఏదో ఆశించినట్లు అనిపిస్తోందని, కావాలనే బిల్లులు ఆలస్యమయ్యేలా టెక్నికల్ రీజన్స్‌తో ఇబ్బందులు పెడుతున్నారని బెలమర, బొద్దాం, ఉర్జాం, గొల్లలవలస, సంతలక్ష్మీపురం, రాళ్లపాడు సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కొన్నిపనులకు పీసీలు చెల్లించలేదని ఇప్పుడు పనులకు అడ్డం పడుతున్నారని ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కృష్ణచైతన్య అలాంటి వ్యవస్థను ఎట్టి పరిస్థితిలోనూ ప్రోత్సహించవద్దని, అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడి సదరు పనులు చేయిస్తామని హామీఇచ్చారు. అంతకు ముందు తహసీల్దార్ శ్రీరాములు మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్లు అదనపు ధాన్యం అడిగితే ఎట్టిపరిస్థితిలో ఒప్పుకోవద్దని, అయితే నాణ్యతకు రైతు కట్టుబడి ఉండాలని సూచించారు. అసైన్‌మెంట్ భూముల రైతులకు హక్కుపట్టాలు పంపిణీ చేశారు. వ్యవసాయశాఖ అధికారి చిరంజీవి మాట్లాడుతూ.. అపరాలు, ఆరుతడి పంటలకు అనుకూలమైన వాతావరణం ఉందన్నారు. సూచనలు, సలహాల కోసం స్థానిక ఆర్బీకేలో సంప్రదించాలని కోరారు. ఆరోగ్య విస్తరణాధికారి రవికుమార్ మాట్లాడుతూ.. కోవిడ్ కొత్త వేరియంట్‌పై ఆందోళన చెందకుండా మాస్కులు ధరించి, భౌతికదూరం పాటించాలని చెప్పారు. తీరప్రాంతంలో ఉపాధిపనులు చేసేందుకు మత్స్యకార గ్రామాల్లో అంచనాలు రూపొందించాలని సిబ్బందికి కృష్ణచైతన్య చెప్పారు. మండల పరిషత్ సలహాదారు ముద్దాడ భైరాగినాయుడు, ఏఎంసీ చైర్మన్ దుంపల భాస్కరరావు, ఎంపీడీవో ఉషశ్రీ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కణితి కృష్ణారావు పాల్గొన్నారు.

'ఉపాధి'లో మేట్ల పాత్ర కీలకం

నరసన్నపేట: ఉపాధి హామీ పథకంలో మేట్ల పాత్ర కీలకమని డ్వామా ఏపీవో యుగంధర్ అన్నారు. ఉర్లాంలో మేట్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేట్ల పాత్రను వివరించారు. వేతనదారులకు పూర్తి వేతనం వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. సమావేశంలో టెక్నికల్ అసిస్టెంట్ ఎండ మధుసూదనరావు ఉన్నారు.

సక్రమంగా పని చేయాలి

సరుబుజ్జిలి: ఉపాధిహామీ పనులను సిబ్బంది సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో పీవీ మురళీ మోహన్‌కుమార్ అన్నారు. మండలపరిషత్ కార్యాలయంలో మేట్ల విధులపై అవగాహన కల్పించారు. తదుపరి క్షేత్రస్థాయిలో మేట్లు పనులు ప్రదేశంలో వ్యవహరించాల్సిన తీరుపై శిక్షణ ఇచ్చారు. ఏపీవో బొత్స పార్వతి ఉన్నారు.

రూ. 272 గిట్టుబాటయ్యేలా చూడాలి

జలుమూరు: ఉపాధి వేతనదారులకు రోజుకు 272 రూపాయలు వేతనం గిట్టుబాటయ్యేలా సాంకేతిక, క్షేత్రస్థాయి సిబ్బంది కృషి చేయాలని ఎంపీపీ వాన గోపి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో క్షేత్ర, సాంకేతిక, మేట్లతో శుక్రవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలన్నారు. ఈసీ, ఏపీఓ పట్టు సోమేశ్వరరావు, క్లస్టర్ టీఏ జనార్దనరావు ఉన్నారు.

సంక్షిప్తంగా...

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న స్పీకర్ తమ్మినేని

సరుబుజ్జిలి: పాఠశాలల ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంల సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆమదాలవలస క్యాంపు కార్యాలయంలో స్పీకర్ తమ్మినేని సీతారాం శుక్రవారం ఆవిష్కరించారు. సంఘం రాష్ట్ర ప్రెసిడెంట్ బలివాడ ధనుంజయరావు, గౌరవ ప్రెసిడెంట్ బొంగు సత్యనారాయణ, కార్యదర్శి ఆర్ఎస్ నాయుడు పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య రాముని అక్షింతలు

ఎల్.ఎన్.పేట: మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటికీ అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ చేస్తున్నట్టు విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు లోకనాథ్ అనంద్ అన్నారు. లక్ష్మీనర్సుపేట గ్రామంలోని రామ మందిరంలో అక్షింతల ప్యాకేజీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.

కొత్తూరు: ఉప్పరపేట, ఆకులతంపర, జోగిపాడు గ్రామాల్లో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో అయోధ్య రాముని అంక్షింతాలను పంపిణీ చేశారు. టీటీడీ ఆధ్యాత్మిక మండలి మండల కన్వీనర్ పాగిరి రవి పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత

కొత్తూరు: హైదరాబాద్‌కు చెందిన ఉల్లాస్ ట్రస్టు ప్రతిభవాంతులైన పేద విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం అభినందనీయమని కడుము జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం గొర్లె తిరుమలరావు అన్నారు. పాఠశాలలో 9, 10 తరగతులు చదువుతున్న పది మంది విద్యార్థులకు వెయ్యి రూపాయల చొప్పున ట్రస్టు ప్రతినిధి ఎస్.ప్రసన్న కుమార్, హెచ్ఎం తిరుమలరావు శుక్రవారం అందజేశారు. పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి రూ. లక్ష విరాళం

కొత్తూరు: కొత్తూరులోని సీతారామాలయ అర్చక, సహాయకుల కోసం నిర్మిస్తున్న భవనాలకు విశాఖపట్నం ఆంధ్రా మెడికల్ కాలేజీ విశ్రాంతి చీఫ్ లైబ్రేరియన్ మల్లా మాధవరావు, రూన్సీ దంపతులు లక్ష రూపాయలను విరాళంగా ప్రకటించారు. ఈ మొత్తాన్ని అర్చకుడు లక్షణ పాణిగ్రాహికి శుక్రవారం అందజేశారు. అర్చకులు, సహాయకుల కోసం భవనాల నిర్మాణం కోసం ఈ విరాళాన్ని అందజేసినట్లు మాధవరావు చెప్పారు.

తెలుగు మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

సరుబుజ్జిలి: అంతర్జాతీయ తెలుగు మహా సభలకు సంబంధించిన పోస్టర్‌ను కొత్తకోట హైస్కూల్‌లో శుక్రవారం ఆవిష్కరించారు. హెచ్ఎం టి.బి.ఎస్. శ్రీనివాస్, గురజాడ పురస్కార గ్రహీత కేవీ రాజారావు, రిటైర్డ్ తెలుగు అధ్యాపకుడు కర్నేని జనార్దనరావు, అధ్యాపకులు పార్వతీశం, గోపి, విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.